

Congratulations
Rs.1,00,000




PRIYADARSHINI
INSTITUTE OF SCIENCE
TECHNOLOGY FOR
Collaborated By
RDIO
Hosted By
In Association
with
PROJECT SEED FUNDING
RDIO
ABHAYA
hack
athon
2024
₹10,000/-



Ambitions
an education entity
ISO 9001 : 2015 Certified

AMBITIONS AWARDS FOR EDUCATION Excellence 2024

**Dr. K. NAVEEN BABU**

Chairman, PRIYADARSHINI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY FOR WOMEN, KHAMMAM

is hereby named an award
winner in recognition of having met
the highest standards of excellence in

**Best Engineering College for Educational Excellence**

Given on this 20th January, 2024
Venue: Hotel Radisson Blu Plaza, Hyderavad

Awarded by
Ambitions Career Counsellors

HYDERABAD - VIZAG - VIJAYAWADA - NOIDA - CUTTACK - TIRUPATHI - RANCHI
www.ambitionsmba.com

Event Sponsors

ABBS SSIM GIBS asb

DhiSter

# CERTIFICATE

## of Appreciation

THIS CERTIFICATE IS PROUDLY PRESENTED TO

## Priyadarshini Institute of Engineering & Technology

In recognition of your exceptional support and collaboration in hosting the National Level Career Orientation Webinar On Full Stack Development, we express our heartfelt gratitude.

Your trust in us to guide and inspire your students toward skill knowledge and career readiness is truly appreciated.

We highly value our partnership and eagerly anticipate future collaborations with our mission to empower the next generation for success.

Skill India

N·S·D·C

20th Nov 2023

Date

Issued by

Chaudhary

Radheshyam Chaudhary

Co-Founder

ఈనాడు
epaper.eenadu.net

# ఇన్నోవేషన్ యాత్రకు ఎంపికయిన విద్యార్థులు

**ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన తెలంగాణ ఇన్నోవేషన్ యాత్రకు నిర్వహించిన ఎంపికలో మండల పరిధిలో సాయి ప్రభాత్‌నగర్‌లోని ప్రియదర్శిని యంత్ర విద్య కళాశాల విద్యార్థులు ఎంపికయినట్లు కళాశాల ఛైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మొత్తం 80 మందిని ఎంపిక చేయగా వారిలో 7 మంది తమ కళాశాల విద్యార్థులు ఉన్నట్లు వివరించారు. వీరు వివిధ జిల్లాలలోని కలెక్టర్లను కలిసి అక్కడి స్థానిక సమస్యలను తెలుసుకొని రవాణా, ఆరోగ్యం, విద్య, వాతావరణం తదితర అంశాలపై పరిశోధనలు చేస్తారన్నారు. ఇన్నోవేషన్ యాత్రకు ఎంపికయిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ నవీన్‌బాబుతో పాటుగా ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, అడ్మిన్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, అధ్యాపకులు అభినందించారు.



యాత్రకు ఎంపికయిన విద్యార్థులతో ఛైర్మన్, అధ్యాపకులు

Date : 07/03/2020 EditionName : TELANGANA( KHAMMAM, PALERU ) PageNo : 01

# ఆవిష్కరణ అద్భుతం

- రైతుల కోసం ప్రాజెక్ట్ రూపకల్పన చేసిన ఇంజనీరింగ్ విద్యార్థిని
- చీడపీడల నుంచి పంట రక్షణకు దోహదం



దివ్యశ్రీని అభినందిస్తున్న కళాశాల చైర్మన్ నవీన్‌బాబు


తోటలో విద్యార్థిని రూపొందించిన ప్రాజెక్ట్

**ఖమ్మంసహకారనగర్:** చదువుకునే సమయంలో విద్యార్థులకు ఎన్నో రకాల ఆలోచనలు వస్తుంటాయి. కొందరు ఆ ఆలోచనలను ఆవిష్కరణలుగా మార్చి అద్భుతాలు చేస్తుంటారు. సాంకేతికతను వాడుకొని కొన్నింటికి పరిష్కార మార్గాలు చూపుతుంటారు. దివ్యశ్రీ అనే ఓ ఇంజనీరింగ్ విద్యార్థిని సైతం అలాగే ఆలోచించి రైతుల కోసం ఓ ప్రాజెక్ట్ రూపకల్పన చేసింది. ఆ ప్రాజెక్ట్ పేరు 'సోలార్ కంట్రోల్డ్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టం'.

**ఆలోచన ఇలా మొదలైంది..**

జేఎన్‌టీయూహెచ్ ఆధ్వర్యంలో ఇటీవల ఇన్నోవేషన్ హబ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా యువ శాస్త్రవేత్తల నుంచి ప్రాజెక్టలను ఆహ్వానించారు. దీంతో నగరంలోని ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఈఈఈ మూడో సంవత్సరం చదువుతున్న విద్యార్థిని చిలకబత్తిని దివ్యశ్రీకి ఓ ఆలోచన వచ్చింది. ఆ ఆలోచన రైతులకు ఉపయోగపడేదిగా ఉండాలనేది ఆమె ఉద్దేశం. దీంతో ఆ వైపు దృష్టి సారించింది. తను అనుకున్న లక్ష్యంతో ఓ ప్రాజెక్టను రూపొందించింది. రాష్ట్రస్థాయి ప్రదర్శనకు 283 ప్రాజెక్టలు రాగా దివ్యశ్రీ రూపొందించిన ప్రాజెక్ట్ ద్వితీయ స్థానం సాధించింది.

**ప్రాజెక్ట్ ఏంటంటే..**

రైతులు పంటలు పండించే సమయంలో ఎక్కువగా చీడపీడలు సోకుతుంటాయి. ఈ క్రమంలో పంటకు తీవ్ర నష్టం జరుగుతుంది. ఆ విద్యార్థినిదీ రైతు కుటుంబం కావడంతో వారి కష్టాలు తీర్చాలనుకున్నది. దీంతో 'సోలార్ కంట్రోల్డ్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టం'ను రూపొందించింది. దీని రూపకల్పనకు 3 వోల్ట్స్ కెపాసిటీ కలిగిన సోలార్ ప్యానల్, అందుకు సంబంధించిన బ్యాటరీలు, కలెక్టింగ్ టబ్, స్టాండ్‌లు ఎంచుకుంది. వాటి ఖర్చు రూ.4 వేలు కాగా కళాశాల యజమాన్యం భరించింది. ఈ ప్రాజెక్ట్ అరెకరం పొలం లేదా తోటకు పనిచేస్తుంది. విద్యార్థిని తయారు చేసిన ఈ ప్రాజెక్ట్‌లో సూర్యరశ్మి ముఖ్యపాత్ర పోషిస్తుంది. పంటలను ఆశించడానికి వచ్చే చీడపీడలను ఈ సోలార్ సిస్టం ఆకర్షిస్తుంది. తద్వారా చీడపీడలు వచ్చి సోలార్ ప్యానల్‌పై పడటంతో ఆ వేడికి అవి చనిపోయి కింద ఏర్పాటు చేసిన కలెక్టింగ్ టబ్‌లో పడతాయి. తర్వాత వాటిని ఎరువుగా కూడా ఉపయోగించుకునే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్ట్ రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని విద్యార్థిని తెలిపింది.

## రైతులకు ఉపయోగపడేలా..



మా అమ్మానాన్నలు పంటల సాగు చేసిన సమయంలో చీడపీడలతో నష్టపోయారు. అదే విధంగా రైతులందరూ ఇదే విధంగా పంటలు నష్టపోతున్నారని తెలుసుకున్నా. దీంతో రైతులకు ఉపయోగపడేలా ఏదైనా ప్రాజెక్ట్ తయారు చేయాలనే ఆలోచన వచ్చింది. ఈ 'సోలార్ కంట్రోల్డ్ ఇంటిగ్రేటెడ్ పెస్ట్ మేనేజ్‌మెంట్ సిస్టం' ప్రాజెక్టను వివరించిన సమయంలో మా కళాశాల చైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు, ఇతర సిబ్బంది పూర్తి సహకారం అందించారు. భవిష్యత్తులో రైతుల కోసం అనేక ప్రాజెక్టలు చేసి వారికి ఉపయోగపడేలా చూస్తాను. – దివ్యశ్రీ